# శ్రీ కవికొండల వేంకటరావు - కంద కుక్షి

శ్రీ కవికొండల వేంకటరావుగారి గురించి తెలుగు సాహిత్యం అన్న మాట తెలిసినవాళ్లకు చెప్పాల్సిన పని లేదు.

ఆయన 1949 లో వ్రాసిన "హరివినోదము" అనే రచన నుండి సంగ్రహించిన "కంద కుక్షి" అనే భాగం ఇక్కడ చూడవచ్చు.

తప్పులెక్కడైనా కనపడితే సహృదయంతో సరిదిద్దమని విన్నపం

భవదీయుడు

మాగంటి వంశీ మోహన్

శ్రీరస్తు

# కందకుక్షి

కవికొండల వేంకటరావు

క. తేరెక్కెడు వీరునకును
సారథిగాపలయుఁగాని, క్ష్మాస్థలిఁ బదసం
చారము సేసెడువానికి
నేరువలయు ? బారిచాలు, నిదిగోదేవా ! ౧

క. "భారంబెవనిది ? మోతకు
నీరంబులనిచ్చి, ఘటము నిర్మింపనిచో ?"
"సారాసారవిచారా !
నీరదమునకీఁబడిసదె ? నీకునునంతే !" ౨

క. "పారంబెఱుగునె ముత్తెము
ధీరుఁడు పలనెత్తి దులిపి తీయకయున్నన్ ?
కారణరహితోంకారా !"
"ఆరయుమా స్వాతిచినుకునకునౌతపమున్". ౩

క. "నీరపసుఖ మెచ్చోటను ?"
"వారిధి భంగాలు మటలు పంథను కాంతా !"
"కోరిక లెచ్చోసుండవు ?"
"మారుని దహియించు రుద్రమహిమకడ దాంతా !" ౪

క. దార, సుతాదుల మర్మము
దారమునకు సూదికిఁ గలధర్మముఁబోలున్;
జారించిన దూరించినఁ
గారుతనకు; పేకబిళ్ళగానమె చుదకున్ ? ౫

క. "నీరదివంకర దిరిగిన
నీరంబుద ? యిసుకద ? యలనేరము చెప్పుమా !"
"నీరము నీరధి గలియును;
తీరంబులఁ గలియునిసుక; తెలియుము గర్మన్". ౬

క. "ఘోరదరిద్రత యెవరిది ?"
"సారసబంధితములైన షట్పదములదౌ;
సారసజాతా శ్రీహరి
పేరురమున, ముక్తిగొన్న, వెతలవవికటా !" ౭

క. తారలు పొడిచే దెవ్వఁడు ?
తారలలోఁ జందమామ తగులుకొనిన వే
దారులుదీసే దెవ్వఁడు ?
ఆరహినిన్ రేయిజఱపు నందమెవనిదో ? ౮

క. వీటిడి వ్యాఖ్యానంబుల
సూరిజనుని వాగమృతము చూఱగొనుబెటుక్ ?
ధారాధరపుంఖారపు
గోరాడెదు గొట్టిపోతుకున్ దెల్లంబే ? ౯

క. కీరము పలుకులు పలికిన
నేరిపె నెవ్వండొ యసఁ గనెగడు ధరిత్రిన్;
నారీమణి మర్మములకు
గూరిమియే ప్రాపు; గురుని గోడుండదురా ! ౧౦

క. మొగులున మెఱపురహించుచు,
సొగసుగ వర్షంబుసూపు ; చూపుజగమునున్ ;
తగుసుజ్ఞానంబట్టిద ;
పగపెడు మనలోనివాని ; పగపెడుఁ బరునిన్. ౧౧

క. "ఇది పగ లిది రే" యనుకోఁ
జదలమెదలు సూర్యభాతి, సరిగ "సకాలం
బిది, కాలంబిది," యను, తెలి
వెదియే నీయంగనుండదే ? — తనుదానిన్. ౧౨

క. నరుభాషనరుడు దెలిపిన
నఱపులజంటపులు, పషిలారజములచే,
మెఱపులమేఘంబులు, ప్రభు
నెఱిగించెడు; నెఱుగనిదెది ? యెఱుగుఁజడంబున్. ౧౩

క. కొలిచిన విగ్రహమయ్యెడుఁ
గొలవనిచో శిలయయగును; గొప్పమనమిడన్
గలిగెడుఁ గొండొకదానికి,
పలుకదు రా రాయి, తినదు పళ్ళ ఫలంబుల్. ౧౪

క.  మనుజుడు గడు నను కొనునెద
దనకుంగలబుద్ధిచేతఁ దాదొరననుచున్ ;
దనబుద్ధిని బహుబుద్ధినిఁ
జనదుర భేదింపఁ, బహుపుసత్తాపసియే. ౧౫

క.  నరునట్లె పశుపు మెసవును,
నరుబరె నిలుచుండి పొలమునడుముస నదియున్
వెఱగునఁ జూచును నాకస :
మరయదు బహువీశునన్నయనదిడ నబబే ? ౧౬

క.  మబువేసినంత ప్రొద్దుకు
ప్రభలేవను పోల్కిఁగాచె, ప్రాపంచసుఖా
నుభవమునను బడి, యజ్ఞత
నభవుఁడు లేడనుట వాని యాజ్ఞమఱచుటల్. ౧౭

క.  వబవబవాసలు గురిసిన
నభమునకొక చుక్కఁబోదు; నాదము నన్య
ప్రభవము నర్వము భూమికె;
శుభకృతు లమ్మాడ్కిఁ బ్రోగిషీణిఫలించున్. ౧౮

క.  బురదను పెరిగిన పంకజ
మరయగనఖిలాంశుడయిన యర్కునితోఁ జు
ట్టరికము పడసిన దనుబో
బురదపయికిఁ జిమ్మకాదు; పొరిసురఖిశమై ! ౧౯

క. కవనంపు నవరసమ్ములఁ
గువకువమను పక్షికూతఁ గోరికలున్నె ?
అవిరళమనోహరములగు
చు, వెలయు; దివ్యమగు సృష్టిచోద్యం; బంతే. ౨౦

క. తల్లోని నాల్కపలుకులు
ముల్లోకములకగుపసుల ముంచెంతలురా ?
మొల్లోతునీళ్ళఁ దడిపిడ
జల్లపడదు, పరిగెపడదు, జలధిచోటు యెటుల్ ? ౨౧

క. కల్లమ్ముసంగపుండును,
చల్లమ్మగ, విధివిధిఁ జరియించుచు, మేల్
చల్లోయని యటువవలయు ;
వెల్లడి సేయుమర తలచివిజ్ఞానంబున్ ౨౨

క. ఉల్లంబు బత్తి నెగడదు
పుల్లని పులిహారలుతిని పూపులు చుట్టన్,
ఒళ్ళుదినల్లంబుట్టిన
అల్లోనేరేడు పళ్ళ యాహారమునా ? ౨౩

క. నల్లికి నెత్తురు నత్తువ
యుల్లికి వాసనలునత్తు, వూరూరెగిరే
పుల్లాకుకు సుడి గాడుపు
లిళ్ళవెనుక నత్తువిచ్చు, నెవరెంత్రుహరీ ? ౨౪

క. పిల్లలు బడిలోఁ జదువుచు
నల్లఱి సేయుటలులాంటి దరయుచు సృష్టిన్
ఉల్లంఘించియుఁ దప్పులు
కొల్లలుగా జేయుచుంట; కుఱ్ఱపుగాకోయ్. ౨౫

క. నీళ్ళనుబుట్టిన యగ్గికి
నీళ్ళవలువగుణములేదు, నీళ్ళకుఁబైఁబై
వెళ్ళెడుగాలికిఁ జల్లన;
మళ్ళఁగనఁగ నగ్గిగాలి మైత్రిఁ జెలఁగెడున్ ! ౨౬

క. కాలో చేయో వంగిన
నాలోచించెదవు దేవ, నందాకను నీ
వే లోకము లోకము నీ
దేలాగన్న మచ్చునెగిరెదవునరా ! ౨౭

క. "హాలాహల మెటఁబుట్టెనో ?
"పాలసముద్రంబులోనఁ బర్వేందుముఖీ !"
"ఆలిల యేమి మేలిదె ?"
"ఫాలాక్షునకయ్యెనంట పాయసముసఖీ ! ౨౮

క. నేలది పచ్చికమేసిసి,
గోలను ధననిచ్చి, తాను గోరదు పాలన్,
నీళలు మఱ్ఱులఁ బడసెడు;
ఏలలి నెవరికెవ రుపకరింతురా కనుడీ ! ౨౯

క. కుక్షింభరత్వమునఁ జను
మక్షికముకు నశుచివస్తుమార్గమె దొఱకున్,
అక్షీణమధువుగొని మధు
పక్షిక మితరులకు డాచ, మన్నించు బువుల్ ౩౦

క. చేయెత్తి శిరముకును పై
హాయనమందంగఁబోదు; అందఱుమొకటే
తాయెత్తు కట్టుకొన నీ
యాయువు సాధింపఁబోవ; రందఱు మొకటే. ౩౧

క. కోయన్ గాయలు చేవడు,
దూయన్ బనరాకువచ్చుఁ, దోయజముఖి, లే
బ్రాయమురా, మనసిచ్చును,
న్యాయార్జిత విత్తము మది హాయి నమర్చున్ ౩౨

క. లోయల వానలు గురియుచుఁ
కాయకసపు, పచ్చగడ్డి కనబడునంతన్,
మేయగఁ బశువులు మూగియుఁ
గోయిలలటఁ గొలిచి చన్నకూరుషులిడునే ? ౩౩

క. ఏ యిండ్ల చుట్టు చూచిన
వాయసములెకాని, యవ్వి పాడునె చక్కన్ ?
వాయసములు దవుదఱుమగఁ
బోయిన పికములను వినగఁబోలును కుణ్ణా. ౩౪

క.   మాయద్ద మేమిలేదని
చేయద్దము దీసికొంచుఁ జెరువున గోపి
ప్రేయసి నిలువున నిలబడ,
ఛాయద్దుమటన్న నల్లసామి యెవరురా ? ౩౫

క.   కోయిల కూసినదంటె
కూయించినదింక నొక్క కోయిలచేతన్;
మాయింపదు తనతో ధ్వని;
సాయంతనమందు విన్నశర్వరిగడచున్. ౩౬

క.   పేగదిమఱవని వారికి
రాగంబులు, తీఱియేడ్పు రాగంబులురా !
పేగది మఱచినవారికి
బాగములును యాగములును సన్యాసమురా ! ౩౭

క.   సాగరునకు క్షారము బో
దేగతి నెన్నెన్ని నదుల కేలికయైనన్;
మేఘమునకు దీయము బో
దూగుచు నది సాగరుపయి నొఱిసినడచినన్. ౩౮

క.   కాగిననీళ్ళను జన్నీ
ళ్లేగతి పోసినను గలసి యెసగును నీళ్లై;
సాగదటు పాలతోడుత,
నాగవలయుఁ జల్లబొఱునంతకు మిత్రా ! ౩౯

క.    ఈగకు దోమకు జతయెటు ?
మూగిమురిసికొంచు రోగమూలములగుచున్
భాగస్థులు కష్టన గాం
గాఁగద ! దుష్టుల ప్రవర్తనము జతయంతే ! ౪౦

క.    జ్ఞానంబెవనికి లేదో
యానరుహృది నంధకారమతివికృతమ్మౌ,
తో నరుదెంచెడు వానిన్
గానడు, నరిఁగాననీడు, కలుషవిదూరా ? ౪౧

క.    వీనులకు విందుగూయుచు
కోనముఖరితంబు సేయు కోకిలకొఱకై
మ్రాని కొనల నెమకు నపుడు
కానఁబడెడు కాకములను గసరఁ బిక మెదీ ? ౪౨

క.    జ్ఞానికి నజ్ఞానికినిన్
స్థానంబుల భేదమరయఁ జాలరు జనముల్,
మానితపునుడుల నాడగ
జ్ఞానివెలయుచుండు ; బరుడు జడుడనిపించున్. ౪౩

క.    వానలు పడ్డటె భువి ను
జ్ఞానుల యవతరణమున్ను ; సస్యములకునై
ప్రాణులనవిపోషించిన
మానసముల వీరుతెలివి మాటలఁ బ్రోతుర్. ౪౪

క. ప్రేమను బుట్టుచు జగములు
ప్రేమను లయమందుచున్న పెరవు దెలియుమా ?
క్షేమంకరుడగు నీశ్వరు
నేమాయోపాయమైన ప్రేమ ప్రభయే ! ౪౫

క. కొండెక్కు వాడొకొకయెడ
ముండ్లపొదలూత గొనెడు పోలికదేవా!
చండతరములయినను నీ
దండనములఁ దలనుదాల్తుఁదలగనుదొలగన్. ౪౬

క. తొండముగల జంతువు దాఁ
జెండిమెసవుఁ దూండ్లుపూలు చెరువునఁ బడుచున్ ;
తొండముగల గణపతి యో
దండకుఁ దెమ్మంచుఁ గల్వదండలువాల్చెన్. ౪౭

క. సౌందర్య మెందుగాంచిన
నందందునెకంచె కాయునట్టుల, నీతుర్
దెందంబుగాయుచుండును;
దుందుడుకుపుణుక గులాబిఁ దొట్రిడదేముల్ ? ౪౮

క. అందంబుకొఱకు స్త్రీ
నిం, దమిగూడు నెడ నింటి నియమము పసయే ?
ఎందేనెఱుగుము సృష్టినఁ
గ్రొందామరఁజేరు తేటి గూటి నిలుచునే? ౪౯

క. కందమునఁ దప్పుతడముట
సందెట జవరాలికొంగు సవరించుమిషన్
అందెలలోఁ జేయుంచుట,
సందుచూచి చేయిపైకి సాగించుటలున్. ౫౦

క. విత్తము హరించుచోరున్
గత్తరపేయంగవలయు, ఖండింపవలెన్ ;
చిత్తము హరించు దేవున
కత్తనువతగానిదెయని యర్పింపవలెన్. ౫౧

క. పిచ్చెత్తిన నరునుడువుల
పచ్చిబూతులాడువాని పలుకులలోనన్
అచ్చులు హల్లులు వినబడు;
అచ్చపుభావములు కొదువ యంతే సభలో. ౫౨

క. తిత్తిరిపోతము తనకా
లెత్తుచు నాకసము నిలుపనెంచు వితముగా,
బత్తుడు గుడి గట్టించుచుఁ
గ్రొత్తగ విగ్రహముపెట్టి ఘోషింపఁబరున్. ౫౩

క. పప్పున్నద యుప్పున్నద
ఇప్పొద్దునఁ గూరగలద యేమే? యనుచున్ ;
ధప్పళమును వడియమ్ములు
తప్పక వేయించువాడు తగుగేస్తుండా. ౫౪

క. పెట్టేమ్మి పెట్టఁగోకిల
పిట్టకౌమనుజేరి పాడువేడుకమీరన్ ?
తుట్టతుదయొగరు చిగురెగ !
ఎట్టెట్టేమిడ్డుకవి యొసగించు నుడిన్. ౨౫

క. నిప్పులవి యెన్నియుండిన
నుప్పతిలదు దీపకాంతి; యొకచిటివత్తిన్
జప్పున నంటింపగనే
ఎప్పెడవెలుగే ! తెలియుడిల దృఢమతివాడిన్. ౨౬

క. పిట్టుపరివీధి నెగురన్
జెట్టుపలను విప్పియార్చుఁ, జెట్టుపయినిదాఁ
బట్టాని నిలుచునప్పుడు
గట్టిఫలముఁ గొఱుకు, కర్మ కౌశలమంతే ! ౨౭

క. బత్తాయికాయ నొలుచుచు
బత్తిని దేవునకు బెట్టఁ బడయగవచ్చున్
అత్తానలఁ గొన్నితొనలను;
అత్తెగువను నొలవకున్న నర్చకుడిడునే ? ౨౮

క. ముచ్చేమటలోడ్చు నంతట
పచ్చిన నొకకొత్తకాను వచ్చును; రాదేన్
పచ్చిపులుసులో మిర్చికి,
పచ్చిచేపకున్ను కొదవె పాటట్టిదిరా ? ౨౯

క. నిత్యానందం బెవనిది ?
సత్యాన్వేషణపరునిది; స్వార్థమనంగన్
బ్రత్యేకతయన నెఱుగడు;
అత్యంతంబతని దృష్టి యఖిలమునిండున్. ౬౦

క. సరసత సౌందర్యప్రభ
గరితకుఁ గోకంచుద్రిప్పి కట్టనురాబో,
దరయమె గరగలఁ గోకలు ?
మెఱసి మెలగవలయు మాననీయపు మనికిన్. ౬౧

క. చెఱకునకుఁ దీపి వేఱన
దొఱకదురా, చివరదవ్వ దొఱకదురా మ
ధ్యరహిని నమల దొఱకునుర !
అరయుమి జీవనము తీపియవనిపై నెరా ! ౬౨

క. సరసత చక్కందనమున్
తరుణత్వము మధురకంఠనాదము నతికిన్
పరు నాకర్షింపను నుప
కరణాల్, నిలుపవవి, ప్రేమెకతకు నిలబడున్. ౬౩

క. బురదన్ నీటన్ బుట్టియు
సరసిజదళమంటనీదు జలముననటినిన్,
నరుడా ! యవ్విధముననే
ధరసుఖములఁ గష్టములను దగులానకుమా ! ౬౪

క.   ఎఱుగుదె నీభార్యనుమును ?
ఎఱుగుదె నీబిడ్డలమును ? ఎఱుగకయున్నన్
పెరిమయిడుదు వారియెడల;
ఎఱిగిన భగవంతు మఱిగి ప్రేమింపవయో ! ౬౫

క.   తరుణవయోవిభవము రాఁ
దరుణీమణియందు మనసు దగిలించినటుల్
పరిపాక కర్మమునఁ గన
మఱిగెదురాదేవుచింత, మానవురవరా ! ౬౬

క.   పులికిం గ్రౌర్యము మిక్కిలి,
చలిక్రౌర్యము దానిమించుఁ జలిచే వణికె
యలనాయకు గవయని చెలి
పొలయలుకనుజెలగు క్రౌర్యము పులికె చలియో. ౬౭

క.   తలచిన రాముని దలపుము,
కొలచిన సీతాసమేతుఁ గొలువుముమనసా !
పిలచిన కృష్ణుని బిలువుము
నిలిచిన యాదవకిశోరునీడ నిలువుమా ! ౬౮

క.   తెలవాఱునంత చూడగ
వలయునురా సూర్యదేవు బాలకిరణముల్.
అలకిరణద్యోతులఁగద
తెలవాఱెడు, మనమొగాలు తేటంబడెడిన్. ౬౯

క. వెల యెఱుగని వానికి శిల,
వెల యెఱిగిన వానికి మణివిధము గదోయీ!
తలపోత గొననివాడును
తలపోతంగొనినవాడు ధరణిం గుర్రా! ౭౦

క. రావికి వేపంగలిపిన
రావిరవళివేము సేతరాదయినను దా
జీవకళను విను రావిన్;
గోవిదు సద్గోష్ఠిచేరి కొలువుము కుర్రా! ౭౧

క. గాధకుఁ గారణమడుగకు,
బాధకుఁగారణమునడిగి బాపుము సలుపున్,
బోధకుఁ గారణమడుగకు,
ఆధికిఁ గారణమునడిగి యడగింపవెతన్. ౭౨

క. ఏపగిది విడుచు బువ్వులు,
ఏపగిదిన్ బొడుచు జుక్క, లేపగిదిని ర
త్నోపలములు ధగధగమను,
ఆపగిదిన్ దివ్యచక్షువమరనగు నెదన్. ౭౩

క. సాధువుని సదావృత్తి క
నాధమనోవృత్తికిని గణనయని పేరే?
మేధావి గాతపోయిన,
మాధవుడే ధవుడటంచు మతినమ్మనిచో? ౭౪

క. నాసాపుటముల వాయువు
దీసివిడుచునపుడు దేని దెలియగ వలయున్ ?
రోసమున బుస్సుమనెడు స
రీసృపముగాదు నిజశరీరమును సఖా ! ౭౫

క. భోజనము నిదుర రెండును
నేజనునకు వలయు; వాని నేమరరెవరున్.
ప్రాఁజదువు చదువడొక్కఁడు,
యోజనమున్ జేయదొకడు యుక్తపథంబున్. ౭౬

క. త్రాచుకు దాల్వోయుచు మన
లోచనముల ముందునుంచి లోకువసేయన్
వేచక మానునె ? యెప్పుడొ
వేచిపడగ నెత్తి కాటువేయు, విషమిడున్. ౭౭

క. చేదన్నది వేమునకా ?
వాదన్నది దుష్టురాలి వర్తనమునకా ?
స్వాదువు తిని చేదు తెలిసి
వాదించెదు మనకుగాని, పత్నికిగానీ ! ౭౮

క. కూపమున బడిన వారిని
గాపాడన్ ద్రాడు వలయుఁగడ వలయునురా !
పాపమున బడినవారికొ
నీపాదము వెంటవెంటనే యుండుహరీ ! ౭౯

క. రాదుర దయ, లేదుర దయ;
చేదురదలువోవ నిన్నుఁ జెందుదురదయన్;
ఈదరినిం బాపుడవై
యాదరికిన్ బోదుపేని యమభటులు ఖలా! ౭౦

క. కవటాకు తమ్మలమ్మను
జవరాలందిచ్చునంత చాలదు; తానుం
గవగాఁ గూర్చుని, సేవిం
పవలయు వరుఁగూడి మెలసి భాషించుచునున్. ౭౧

క. మఱిచెట్టుకూడ దిగునెడ,
బరువగు కొమ్మలను నిలిపి, పడనీయదిలన్;
కరమున్ మగవాండ్రందుల
కొఱకని గడ్డంబు వెంచుకొందురు కొమ్మా! ౭౨

క. వినువీధిఁ బక్షి యెగిరిన
గుణము నినాదించి బోయకొట్టు స్థిరుండై,
చనబోడు పక్షితోడుత,
అనయమ్మటిదాత్మతత్వ మచలపుగుఱితో. ౭౩

క. కులకాంత యెపుడు మగనిన్
వెలపెడునందంబుగూర్చి వినిపించదిలన్,
తలచున్ బెండిలివిందులు,
తలచున్ శోభనపుఁ జీర, తలచున్ గాన్పున్. ౭౪

క. దీపంబు గాంతియిచ్చిన,
దీపములో నలుపేనకుమ; తెలివిజగముకై
యేపగిది నుపకరించిన
లోపల మన తెలివిలేమి రూఢియెకుత్తా ! ౮౫

క. దేవునకు హృదయముండిన
దేవుని హృదయంబు రొదనదించుట లెచటో ?
భావింప దీనులందున,
పావనజనకోటిమధ్య, పసిపిల్లయెడన్ ! ౮౬

క. కోపము వోయినవానికి
తాపంబావెనుకబోవు; తాపముతో సం
తాపమువోవును; లేదిక
పాపంబన; కోపతాపభావా లఘముల్. ౮౭

క. పుట్టుకపట్టియుఁ బేరుం
బట్టియు దాబమ్మయయ్యుఁ బరదారను వే
మిట్టిపడి బలిమిచేతన్
బట్టుటచేఁగాదె పెడియెఁబౌలస్త్యుఁడు మున్. ౮౮

క. దున్నిన రైతుకు మన్నేన్
మొన్నటిదాకాను మిగిలె; పూజ్యమదియునేఁ
డన్నా ! రైతేడ్చెడు; పడిఁ
గన్నీటికిఁ బొలముమన్ను కదలిఁ గలియగన్. ౮౯

క. చింతాకులు లగువారికి
సంతోషముగూర్చు మంచిసంగీతమనన్,
జింతాకులలోఁ గోయిల
పంతానన్ గూయునేడు, పరికింపనఖా! ౯౦

క. శ్రీరంగ! రంగ! రంగా!
నారంగఫలమ్ము నీకు నైవేద్యము; నో
రూరంగ వలుచుకొనితిను;
గోరెంతను! నీదునోరు గొప్పనునెంతున్. ౯౧

క. "నీరూపమెంత? యద్దము
నారసికొని మురియు" మన్న, నకట! తనియఁబో,
"నేరూపమైనఁ జూపున
దేరా? యయ్యద్ద" మంచు నెక్కిరిపింతున్. ౯౨

క. నీరధిని బోవునాతడు
తారనొకటి గుఱిగ గొనుచు దఱలెడునటు, సం
సారమున జరుగు నాతం
డారసి కొనుచుండవలయు నాముష్మికమున్. ౯౩

క. పాఱునియెడ, పంచమునెడ
వీరునియెడ, భీరునియెడ—వినవేమి? మహో
దారునియెడ, దారుణునెడ,
నారయ, పరమాత్ముడుండు వ్యాప్తి మెఱయుచున్. ౯౪

క. ఊరెవరు గట్టినారలు?
పేరెవ్వరు పెట్టినారు? పెదబాబయ్యా!
నీరెవ్వరిచ్చువారలు ?
కూరాకెవఁడిచ్చుఁ గూడుగుడ్డ యెవఁడిడుఁగా ? ౯౫

క. చేరాని పనులు చేయకు,
పోరిమివంకకును బుద్ధిపోనీయకుమీ!
ఓరిమియెయ్యెడ వదలకు,
నారాయణపదకమలము నమ్మినిలువుమీ ? ౯౬

క. శ్రీరామమయసునామం
బారామమయంబుసేయ నలరి శుకంబుల్
దారిఁగను పొంతతెక్కాల;
కారాతులకో ? పెనుసుడి గాడ్పు లె జరుగున్. ౯౭

క. నూరేండ్లాయుర్దాయము,
మేరువు బంగారమిచ్చి; మేనునకును దో
ప్పారం బీయని మచ్చగు
నారాయణనమ్మిగయిడి నదత యిడనిచో, ౯౮

క. సూర్యునకు రెండుపూటల
నార్యులు మ్రొక్కేటివారు, అధునాతనులో?
భార్యకుమ్రొక్కుచు — 'కాఫీ
కుర్యాత్' అనువారు; పొద్దుగొడవేలేదే! ౯౯

*****************************************************************************
మాగంటి వంశీ మోహన్ http://www.maganti.org/

క. శ్రీరాముని సద్ధర్మము
ఆ రాధాధవుని కర్మణానుసరణ మెం
దారయఁదరుణోపాయాల్
భారతవర్షంబునందు భ్రాతృవరేణ్యా! ౧౦౦